

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## రాజన్న రాజ్యమే రావాలని చాటరా! పాటను రిలీజ్ చేసిన విజయసాయి రెడ్డి



**నెల్లూరు రూరల్,ప్రభాతవార్త,మార్చి 14, :** వైయస్సార్సీపి వీరాభిమాని డాక్టర్ రాచపాలెం రఘు రచించిన రాజన్న రాజ్యమే రావాలని చాటరా!పాటను గురువారం నెల్లూరు రామ్మూర్తి నగర్ లోని వైయస్సార్సీపి ఆఫీస్ నందు నెల్లూరు జిల్లా పార్లమెంట్ అభ్యర్థి,రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి,జిల్లా అధ్యక్షులు పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నెల్లూరు సిటీ అభ్యర్థి ఎమ్.డి.ఖలీల్ అహ్మద,రచయిత మురళీమోహన్ రాజు,వేనాటి శ్రీకాంత్ రెడ్డి,గణేశం వెంకటేశ్వర్లు,లోకి రెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు బాధ్యతాయుతంగా చేపట్టాలి



**కోవూరు, మార్చి 14 ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల విధులు నిర్వహించే సెక్టోరియల్ అధికారులు, పోలీస్ అధికారులు తమకు కేటాయించిన విధులు , బాధ్యతలను పారదర్శకంగా నిర్వహించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం సెక్టోరియల్ అధికారులు, పోలీసు అధికారులు, నోడల్ అధికారులకు ఎన్నికల్లో చేపట్టాల్సిన విధులు, బాధ్యతలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి వారికి కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా సెక్టోరియల్ అధికారులు వారి వారి పరిధిలో కేటాయించిన పోలింగ్ బూత్‌లలో మౌలిక సదుపాయాలు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి ఉన్నాయా అనే విషయాలను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ఈవీఎంలపై కూడా ఈ అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ప్రతి సెక్టోరియల్ అధికారి వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో గత ఎన్నికల్లో 10 శాతం కంటే తక్కువ పోలింగ్ ఏమైనా జరిగిందా.. ఎక్కడైనా రీ పోలింగ్ జరిగిందా అనే విషయాలను వారు పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. తహసీల్దార్ విజయశ్రీ, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్లు మధుసూదన్‌రావు, రవి కుమార్, తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో అపూర్వ స్పందన-ఎంపీ ఆదాల



**నెల్లూరు రూరల్ మార్చి 14,,ప్రభాతవార్త,** ఈ గ్రామంలోకి వెళ్లిన జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలుతో మాకు అపూర్వ స్పందన లభిస్తుంది నెల్లూరు రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు.దొంతాలి గ్రామంలో 5 లక్షల రూపాయల ఎంపీ లాండ్స్ నిధులతో నిర్మించిన నాంచారమ్మ చెరువు అలుగు పునరుద్దరణ పనులకు,దొంతాలి గ్రామంలో 35 లక్షల రూపాయలు జీజీఎంపీ నిధులతో నిర్మించిన సిమెంట్ కాలువల నిర్మాణాలకు నెల్లూరు రూరల్ వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు.ఈ మేరకు గురువారం నెల్లూరు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రాభకర్ రెడ్డి తొంతాలి గ్రామానికి చేరుకొని అభివృద్ధి నిర్మాణపనులకు ప్రారంభోత్సవాల చేయడం జరిగింది.అభివృద్ధి నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం చేసేందుకు దొంతాలి గ్రామానికి విచ్చేసిన నెల్లూరు వైయస్సార్సీని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రాభకార్ రెడ్డి దొంతాలి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు.దొంతాలి వాసులు తప్పెట్ల మేళాలు నృత్యాలు చేస్తూ పూల వర్షం కురిపించి బ్రహ్మరథం పట్టారు.గ్రామానికి చెందిన యువకులు భారీ బైక్ ర్యాలీ చేపట్టి త్వరలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దతు ప్రకించారు.పెత్తనం చెలాయించి కేవలం ప్రలోభాల కోసం ఇతర పార్టీలకు వెళ్లిన ఒకరిద్దరితో దొంతాలి గ్రామంలో వైయస్సార్సీపి కి ఎటువంటి నష్టం లేదని మా గ్రామస్తులంతా వైయస్సార్సీపి తోనే ఉంటూ ఆదాల ప్రభాకర్ రెడ్డికి అండగా ఉంటున్నామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా దొంతాలి గ్రామంలఓ ఉచితంగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకున్న జగనన్న ఇళ్ల పట్టాలను డీసీసీబీ మాజీ అధ్యక్షుల ఆనం విజయకుమార్ రెడ్డితో కలిసి అబ్దిదారులకు నెల్లూరు రూరల్ వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తాను ఈ గ్రామంలో ఇప్పటివరకు అనేక సార్లు అభివృద్ధి కార్యక్రమాలు పూన పర్యటించడం జరిగిందని,అయితే ఇంత పెద్ద స్థాయిలో భారీ స్వాగతాన్ని అందించిన పరిస్థితి ఇప్పుడు మాత్రమే కల్లారా చూడడం జరిగిందని అందుకు దొంతలి గ్రామ ప్రజలను యువనాయకులైన చండీ శేఖర్ చండీ సురేష్ లను మనస్ఫూర్తిగా అభినందిస్తున్న అని వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకార్ రెడ్డి చేప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ బీసీ సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ బీసీ సెల్ కార్యదర్శి సిహెచ్ హరిబాబు యాదవ్,ఎంపీపీ బూడిద విజయకుమార్,వైయస్సార్సీపి నాయకులు బెల్లంకొండ వెంకయ్య,బెల్లంకొండ రమణయ్య,ప్రసాద్ మాజీ సర్పంచ్ రమణయ్య,శినయ్య,నాంచారమ్మ గిరిజన కాలనీ నాయకులు అచ్చయ్య,దయాకర్ తదితరులు పాటు జడ్పిటీసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు షేక్ ఖాజావలి జిల్లా వైసీపీ కార్యవర్గ సభ్యులు సిహెచ్ సూరిబాబు దొంతాలి గ్రామస్తులు,వైయస్సార్సీపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావలిలో టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేస్తా..
## వస్త్ర వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దుతా !



**కావలి, మార్చి 14 ప్రభాతవార్త** కావలిలో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుకు కృషి చేసి వస్త్ర వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దుతానని టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి కావలి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి వస్త్ర వ్యాపారులకు హామీ ఇచ్చారు. గురువారం కావలి పట్టణంలోని అరుణోదయ, శుభోదయ. నవోదయ వస్త్ర మార్కెట్లలో కావ్య కృష్ణారెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ మార్కెట్లలోని వస్త్ర వ్యాపారస్తులు పోటీలుపడుతూ కావ్య కృష్ణారెడ్డిని పూలమాలలతో, శాలువలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా ఆయన వస్త్ర వ్యాపారులతో మాట్లాడారు. వస్త్ర వ్యాపారంలో వున్న ఇబ్బందులు, కావాల్సిన సౌకర్యాలు,విస్తరణ అవసరమైన మౌలిక సదుపాయాలపై ముచ్చటించారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న కావలిలో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేసుకుంటే కావలిని దేశంలో పెద్ద మార్కెట్‌గా రూపుదిద్దుకోవచ్చునన్నారు. వేలాది మంది యువతకు ఉపాధి కలిగించవచ్చునన్నారు. మీ అందరి ఆశీస్సులు, ఆదరాభిమానాలతో ఎమ్మెల్యే అయిన వెంటనే అందుకు కృషి చేస్తానన్నారు. సైకిల్ గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఎంపిగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన రాష్ట్ర నేతలు, మండల నేతలు, నియోజకవర్గ నేతలు, పవన్‌కళ్యాణ్, నందమూరి అభిమానులు, వస్త్ర వ్యాపారస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రశాంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన చేజర్ల



**నెల్లూరు మార్చి 14, ప్రభాత వార్త- వైద్యం** తెలుగుదేశం పార్టీ కోవూరు నియోజకవర్గ అభ్యర్థిగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డిని, నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నివాసంలో నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి మర్యాదపూర్వకంగా ఆమెను పూలబొక్కేని అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు.

# మూడో విడత ఈబీసీ నేస్తం నిధులు విడుదల



**నెల్లూరు అర్బన్,మార్చి14,ప్రభాతవార్త ;** అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడిన పేదలకుకూడా అండగా నిలవాలనే గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ఈబీసీ నేస్తం అగ్రవర్ణాల్లోని పేదలకు ఎంతో తాడ్పాటు నందిస్తోందని ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు.గురువారం ఉదయం నంద్యాల జిల్లా బనగానపల్లె నుండి ఈబీసీ నేస్తం మూడో విడత నిధులు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విడుదల చేశారు.నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో వర్చువల్‌గా జడ్పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ ,నగరమేయర్ స్రవంతి జయవర్ధన్,ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్‌చక్రవర్తి, కలెక్టర్ హరినారాయణన్,ఈబీసీ నేస్తం లబ్ధిదారులు పాల్గొన్నారు.45 నుండి 60సంవత్సరాల మధ్యగల ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ కులాలకు చెందిన మహిళల ఖాతాల్లో రూ.15000 చొప్పున క్రమం తప్పకుండా అందిస్తూ,వరుసగా 3వ ఏడాది కూడా అందజేసినందుకు ముఖ్యమంత్రికి జిల్లాలోని అక్కచెల్లెమ్మల తరుపున ధన్యవాదాలు తెలిపారు.ఓసీ సామాజిక వర్గానికి చెందిన అర్హులైన 4,19,583 మంది అక్క చెల్లెమ్మలకు రూ.629.37కోట్ల రూపాయలను వారి ఖాతాలకు ముఖ్యమంత్రి బటన్ నొక్కి జమచేసినట్లు చెప్పారు.ఒకనెల్లూరు జిల్లాలోని ఇప్పవరకు 3వ విడతల్లో ఈబీసీ నేస్తం ద్వారా సుమారు 132కోట్లు అగ్రవర్ణాల్లోని మహిళలకు అందజేసినట్లు చెప్పారు.ఈ పథకాన్ని సద్వినియోగం సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వావలంభన సాధించాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. అనంతరం ఈబీసీ నేస్తం పథకం ద్వారా జిల్లాలోని 29042మంది లబ్ధిదారులకు రూ.43.56కోట్ల రూపాయల పంపిణీ మెగా చెక్కును ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఈ డినిర్మలాదేవి,జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య, సంచారజాతుల కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఆసిఫా ,ఈబీసీ నేస్తం లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఉదయగిరిలో విస్తృతంగా పర్యటించిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాకర్ల సురేష్



**ఉదయగిరి,మార్చి14,ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో తెలుగుదేశం పార్టీ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ విస్తృతంగా పర్యటించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులను, అభిమానులను,జనసేన పార్టీ కార్యకర్తలను ఆత్మీయ సమావేశంలో భాగంగా కలుసుకోవడం జరిగింది. చేజర్ల సుబ్బారెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన కాకర్ల సురేష్‌ను చేజర్ల సుబ్బారెడ్డి సాదరంగా ఆహ్వానించి టీ విందును అందించారు.మైనార్టీసెల్ నాయకులు రియాజ్‌తోకలిసి ఉదయగిరిలోని దర్గాను సందర్శించిన ఆయన అక్కడ మతపెద్దలతో కలిసి ప్రార్ధనలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆయన వచ్చిన సందర్భంగా టపాసులు పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తంచేశారు.దిలార్‌బావి వీధిలోని కుటుంబాలను సందర్శించిన ఆయన ప్రతి ఇంటింకి వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుంద ని,ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి ఖచ్చితంగా జరిగి తీరుతుందన్నారు.జనసేన,బిజెపి పార్టీలను కలుపుకుని రాబోయే ఎన్నికల్లో ముందుకు వెళ్తామని గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.కాకర్ల సురేష్ రాకతో టిడిపి శ్రేణుల్లో కొత్త ఉత్సాహం వచ్చిందని,తెలుగుదేశం పార్టీ గెలుపును ఎవ్వరూ ఆపలేరనివారు అన్నారు. తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న యాదవ్,గడ్డం శ్రీనివాసులు,ఉప్పుటూరి హరి, సందాని,తుమ్మల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేను, శ్రీధర్‌రెడ్డి అండగా ఉంటాం



**నెల్లూరు మార్చి 14, ప్రభాతవార్త-వైద్యం** గత ఐదేళ్ళలో మీరు ఎన్ని కష్టాలు పడ్డారో మాకు తెలుసని, ఇకపై మీకు ఎలాంటి కష్టాలు కలుగకుండా చూసుకునేందుకు ఎల్లవేళలా నేను, శ్రీధర్‌రెడ్డి అండగా ఉంటామని రాజ్యసభ సభ్యుడు, తెలుగుదేశం పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి హామీ ఇచ్చాడు. గురువారం నగరంలోని అన్నమయ్య సర్కిల్ సమీపంలో ఉన్న పిచ్చిరెడ్డి కళ్యాణమండపంలో టీడీపీ జనసేల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథులుగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిలు పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎన్నికల వరకు మా మాట వినండని, అ తరువాత మీ మాటకు అనుగుణంగా మేము నడుచుకుంటామని వీపిఆర్, శ్రీధర్‌రెడ్డిలు అన్నారు. ఒక కార్యకర్తగా కష్టం ఏ విధంగా ఉంటుందో నాకు బాగా తెలుసని ఎమ్మెల్యే అన్నాడు. రాబోయే ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా నేను, రూరల్ నియోజకవర్గ అభ్యర్థిగా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పోటీ చేస్తున్నామని, మీ అందరి ఆశీస్సులు మాకు అందచేసి మమ్మల్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆత్మీయ సమావేశంలో కోరాడు. ఆత్మవిశ్వాసంతో ఈ ఎన్నికలకు వెళ్దామని, వైసీపీ పార్టీ తాడో పేడో తేల్చేదామని శ్రీధర్‌రెడ్డి అన్నాడు. రాష్ట్రంలో పూర్తిగా సంక్షేమం, అభివృద్ధి అనేవి కనుమరుగైపోయాయని వారన్నారు. సంక్షేమం, అభివృద్ధి మరలా జరగాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. సమావేశం నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## కందుకూరు టిడిపి అభ్యర్థిగా ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు,మార్చి14,ప్రభాతవార్త** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కందుకూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఇంటూరి నాగేశ్వరరావును ప్రకటించా రు .గురువారం తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నా యుడు రెండవ జాబితాను విడుదల చేశారు.ఈ సందర్భంగా నాగేశ్వ రరావు పేరును ప్రకటించారు.ఇంటూరి నాగేశ్వరరావు వలేటివారిపాలెం మండలం బడేవారిపాలెం కు చెందిన వ్యక్తి.గత రెండేళ్ల క్రితం టిడిపి ఇన్‌చార్జిగా ఇక్కడ ఉన్నారు.క్రియాశీలక రాజకీయాలు పోషిస్తూ వచ్చారు.గతంలో బడేవారిపాలెం సర్పంచ్‌గా ఆయన సతీమణిని నిలబెట్టి అత్యధిక మెజారిటీతో గెలపొందడం జరిగింది.తదుపరి హైదరాబాద్‌లో రియల్ఎస్టేట్ వ్యాపార రంగంలో ఉన్నారు.ఆయన గత 2ఏళ్లుగా టిడిపి తెలుగుదేశం పార్టీ వ్యవహారాల్లో చురుగ్గా పాల్గొంటూ వచ్చారు.అయితే మొదటి జాబితాలో చోటు దక్కలేదు.గురువారం విడుదల చేసిన రెండవ జాబితాలో ఇంటూరి నాగేశ్వరరావుకు అవకాశం కల్పించారు.కందుకూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు మానుగుంట మహీధర్‌రెడ్డి,దివి శివరాం అంతకు పూర్వం నల్లమోతు చెంచురామానాయుడు,దివి కొండయ్య చౌదరి,ఆదినారాయణరెడ్డి తదితర హేమాహేమీలు రాజకీయ రంగంలో ఉన్నారు.ఇటీవల కాలంలో దివి శివరాం 3సార్లు ఓటమిపాలు కావడంతో ఆయన పార్టీకే పరిమితమైయ్యారు.మానుగుంట మహీధర్‌రెడ్డి ప్రస్తుత శాసనసభ్యుడిగా ఉన్నారు.ఆయన కూడా ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు.వైసీపీ అభ్యర్థిగా కనిగిరి నియోజకవర్గానికి చెందిన బుర్రా మధుసూధన్ యాదవ్‌ను నియమించడం జరిగింది.ఆయన ప్రచారంలో ఉన్నారు.ఇదే క్రమంలో ఇంటూరి నాగేశ్వరరావు అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయడం జరిగింది.గురువారం సాయంత్రం విజయవాడ నుండి వచ్చి కందుకూరు గ్రామదేవత శ్రీ అంకమ్మతల్లి దేవాలయంలో పూజలు నిర్వహించారు.తదనంతరం పలు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహిస్తూ,ఎవ్వరికీ లేని అవకాశం తనకు చిన్నవయస్సులోనే నారాచంద్రబాబునాయుడు,నారా లోకేష్,తెలుగుదేశం పార్టీ కల్పించిందని,కందుకూరు ప్రజల అభివృద్ధికి పాటుపడటానికి తనకు అవకాశాన్ని కల్పించినందుకు కృతజ్ఞతులు తెలిపారు.నియోజకవర్గంలోని అన్ని పార్టీల వారిని,అన్ని వర్గాలను కలుపుకుని పోతానని చెప్పారు. జనసేనా,బిజెపి,నాయకులతో కలిసి ప్రచారం చేసి ప్రజలను మెప్పించి తెలుగుదేశం పార్టీ విజయబాహుటాన్ని ఎగరవేస్తానని ప్రకటించారు.

## సార్ మీ వెంటే నడుస్తాం



**నెల్లూరు మార్చి 14, ప్రభాతవార్త-వైద్యం** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సార్ మేమంతా మీ వెంటే నడుస్తామని జనసేన నేతలు టీడీపీ పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. గురువారం నగరంలోని గోమతినగర్‌లో ఉన్న నారాయణ క్యాంపు కార్యాలయంలో జనసేన జాతీయ ప్రతినిధి వేములపాటి అజయ్, టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి, టీడీపీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, తాళ్ళపాక అనూరాధ, నగర అధ్యక్షుడు మామిడాల మధులతో కలిసి నారాయణ, నగరంలోని 28 డివిజన్లకు సంబంధించిన జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలతో భేటీ అయ్యారు. నారాయణ రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించారు. నగరంలో ఉమ్మడి కూటమి అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని జనసేన పనిచేస్తుందని వారు నారాయణకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందరరామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సుధీర్, జిల్లా సెక్రెటరీ హరిరెడ్డి, నగర కార్యదర్శి హేమచంద్రయాదవ్, కృష్ణవేణి, ప్రచార కమిటీ ఇన్‌చార్జ్ సురేష్, రవికుమార్, నాగరత్నం, నందిని, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సాయినాధునికి ప్రత్యేక పూజలు

**విడవలూరు,మార్చి 14,ప్రభాతవార్త:**మండల కేంద్రంలోని వెలసి ఉన్న శ్రీ సాయినాధునికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారికి ఉదయం అభిషేకాలు అర్చనలు చేయడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.దీంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమంల ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ఆలయ సేవకులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

## ఆత్మకూరు 'ఆనం'కే ఖరారు చేసిన అధిష్టానం



**ఆత్మకూరు,మార్చి14,ప్రభాతవార్త :** ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి వెంకటగిరి శాసనస భ్యులు ఆనం రామనారాయణరెడ్డికే నని తెలుగుదేశంపార్టీ అధిష్టానం ఖరా రు చేసింది. గురువారం ఆపార్టీ విడుదల చేసిన 2వ విడత జాబి తాలో ఆనం రామనారాయణరెడ్డి పేరును అధికా రికంగా ఖరారు చేశారు. దీంతో ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆనం అభిమానులు,ఆనం అనుచరులు, తెలుగుదేశం వర్గాల్లో ఆనందోత్సాహాలు వెల్లువ వుతున్నాయి. ఆనం రామ నారాయణ రెడ్డి కుటుంబానికి నెల్లూరుజి ల్లాలోనే ఒక బలమైన రాజకీయ కు టుంబంగా గుర్తింపు ఉంది. 1983లో టిడిపి అభ్యర్థిగా నెల్లూరులో విజయం సాధించారు. 1999 నుండి 2004 వరకు రాపూరు శాసనసభ్యునిగా ఉన్నారు. 2009లో ఆత్మకూరు బరిలో నిలిచి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలు పొందారు.2019 ఎన్నికల్లో వెంకటగిరినుంచి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి విజ యం సాధించారు. 2024 లో ఆత్మకూరు నుంచి మరో సారి తెలుగుదేశం, జనసేన , బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

## కోవూరు దేశం అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**కోవూరు మార్చి 14 ప్రభాతవార్త :** కోవూరు నియోజవకర్గంలో సార్వత్రిక ఎన్నికలు 1952లో ప్రారంభమైయ్యాయి. ఇప్పటి వరకు జరిగిన 12 ఎన్నికలలో ఏపార్టీ కూడా మహిళా అభ్యర్థికి అవకాశం ఇచ్చిన దాఖలాలు లేవు.కోవూరు గడ్డపై తొలి మహిళా అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ నుండి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి అవకాశం దక్కింది.ఇప్పటి వరకు ప్రశాంతిరెడ్డి ఉత్తర భారతదేశ,తిరుమల,తిరుపతి దేవస్థానం స్థానిక సలహా కమీటి అధ్యక్షురాలుగా పనిచేశారు. ప్రస్తుత ఆమె భర్త వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి టిడిపి నుండి పార్లమెంట్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు.గత రెండు వారాలు కోవూరు దేశం అభ్యర్థి విషయంలో ఎంతో ఉత్కంఠత నెలకొని వున్నింది. టిడిపి అధిష్టాన వర్గం కూడా అభ్యర్థి విషయంలో తీవ్ర స్థాయిలో సర్వేలు నిర్వహించారు. ఇప్పటి వరకు ఈ సీటుపై పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఎన్నో అశాలు పెట్టుకొని పార్టీ అధిష్టానం ఆదేశానుసారం గతరెండు సంవత్సరాలుగా గడపగడపకు వెళ్ళి బాబుగ్యారెంట్ మ్యానిఫెస్టు విషయం ప్రజలకు అవగాహన కల్పించారు.జిల్లాలో మారిన రాజకీయా పరిణామాల నేపద్యంలో విపిఆర్ సతీమణికి కోవూరు దేశం అభ్యర్థి విషయాన్ని ఎట్టకేలకు గురువారం టిడిపి అధిష్టాన వర్గం ప్రకటించిన జాబితాలో ఆమె పేరు ఉంది.దీంతో వేమిరెడ్డి వర్గీయులు సంతోషం వ్యక్తం చేశాస్తు న్నారు.

## అట్టహాసంగా మహిళా ఉద్యోగినులకు ఆటలపోటీలు



**నెల్లూరు అర్బన్,మార్చి14,(ప్రభాతవార్త :** ఏపీఎన్‌జీఓస్ అసోసియేషన్ భవన ఆవరణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు జిల్లాలోని మహిళా ఉద్యోగినులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా మహిళా విభాగం చైర్‌పర్సన్,కన్వీనర్ యు.చిన్నమ్మ,ఏపీఎస్ శారద ల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా మలేరియా అధికారిణిహుస్సే నమ్మ,ఏపీఎన్‌జీఓస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ బండారుపల్లి వెంకటేశ్వర్లు,ఏపీఎన్‌జీఓస్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా విభాగం వైస్‌చైర్‌పర్సన్‌స్వర్ణలత జెండాఊపి ఆటలు పోటీలను ప్రారంభించారు. ఈ రోజు జరిగిన లెమన్ అండ్ స్పూన్,టెన్నీకాయిట్,స్కిప్పింగ్,రాంప్‌వాక్,టగ్‌ఆఫ్‌వార్ జరిగింది. ఏపీఎన్‌జీఓస్‌అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు,కార్యదర్శి నాయకుడు వెంకటస్వామి,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో వారి ఇండ్లలో నిరంతరం పని ఒత్తిడితో సతమతమయ్యే మహిళా ఉద్యోగులలో మానసిక చైతన్యం నింపేందుకు క్రీడలు ఒక దివ్య ఔషధంలా ఉపకరిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు నందిమండలం అంజనేయవర్మ ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ,ఉపాధ్యక్షులు ఈదురు కరుణమ్మ,కృష్ణకుమార్,మధు,సంయుక్త కార్యదర్శులు లక్కాకుల పెంచలయ్య,ఈ దూరు విజయ్‌కుమార్,కడెం రాజేంద్రప్రసాద్,నెల్లూరు నగరఅధ్యక్షులు చిలక రామకృష్ణారెడ్డి, కార్యదర్శి దేగల మార్కండేయులు,జిల్లానగర కార్యవర్గ సభ్యులు అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహిళల పేరు మీదే రిజిస్ట్రేషన్ పట్టాలు



**కోవూరు, మార్చి 14 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో అర్హత ఉంటే చాలు ప్రభుత్వ పథకాలు వారి ముంగిటికే అందుతున్నాయని, ఇది ఒక చరిత్ర అని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం కోవూరు సచివాలయం పరిధిలో జగనన్న కాలనీల్లో ఇళ్ల పట్టాలు పొందిన లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ చేయించి ఆ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలు పొందాలంటే జన్మభూమి కమిటీలకు ముడుపులు ఇస్తేనే దక్కేవన్నారు. దీంతో పాటు పింఛన్లు పొందేందుకు గంటల తరబడి ఎండలో వేచి ఉండాల్సిన దుస్థితి ఉండేది. అటువంటి వాటిని పూర్తిగా మార్చివేసి అర్హత ఉంటే చాలు పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలను లబ్దిదారులకు అందించడమే కాకుండా ప్రతి నెల 1వ తేది వేకువజామునే వలంటీర్లు తలుపు తట్టి మరీ పింఛన్లు పంపిణీ చేస్తున్నారన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఏదో విధంగా లబ్ది చేకూరిందని దీనిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధైర్యంగా ఒక మాట చెప్పారని, ఈ ప్రభుత్వం ద్వారా మీకు లబ్ది కలిగి ఉంటే నన్ను ఆశీర్వదించమని చెప్పడం ఆయన పనితనానికి నిదర్శనమన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మహిళలు ఆలోచించి పనిచేసే ప్రభుత్వానికి సహకరించాలన్నారు.:రాష్ట్రంలో అక్కచెల్లెమ్మలకు ఎటువంటి లింక్ డాక్యుమెంట్స్ అవసరం లేకుండానే రిజిస్ట్రేషన్ చేసి మహిళల పేరు మీదనే రిజిస్ట్రేషన్ చేసి వారికి పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఒక్కొక్క ఇంటికి రిజిస్ట్రేషన్ చేయించాలంటే 15 నుంచి 25 వేల వరకు ఖర్చు అవుతుందని, ఒక్క రూపాయి కూడా లబ్దిదారులు డబ్బులు ఖర్చు పెట్టకుండా ప్రభుత్వమే ఖర్చులు భరించి డాక్యుమెంట్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఒకవైపు రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా మానిఫెస్టోలో చెప్పిన విధంగా హామీలను అమలు పరచడమే కాకుండా 33 పథకాలను ప్రవేశపెట్టి వలంటీర్ , సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటికే ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, పార్టీ కన్వీనర్ సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ విజయలు పలు సూచనలు చేశారు. అనంతరం 325 మందికి రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువనాయకులు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, గయాజ్ అహ్మద్, జుబేర్ బాషా, ఎంపీటీసీ సభ్యులు రాజగోపాల్, గ్రామ రెవెన్యూ అధికారి శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

## సహారా రీజనల్,బ్రాంచీ మేనేజర్‌లకు అరెస్టు వారంట్ జారీ చేసిన న్యాయమూర్తి జింకారెడ్డి శేఖర్



**నెల్లూరు అర్బన్,మార్చి14,(ప్రభాతవార్త :** సహారా రీజనల్,బ్రాంచి మేనేజర్‌లకు అరెస్టు వారంట్ జారీ చేసిన న్యాయమూర్తి జింకారెడ్డి శేఖర్ ఈ మేరకు చెన్నై పోలీసు కమిషనర్,నెల్లూరు జిల్లా ఎస్పీలకు ఆదేశాలుజారీ చేసిన జిల్లా న్యాయమూర్తి జింకారెడ్డిశేఖర్ కోర్టు ధిక్కరణకు గాను సహారా క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటి లిమిటెడ్ రీజనల్ మేనేజర్,నెల్లూరు బ్రాంచి మేనేజర్లకు గురువారం ఉమ్మడి నెల్లూరు జిల్లా వినియోగదారుల కోర్టున్యాయమూర్తి జింకారెడ్డి శేఖర్ అరెస్టు వారెంట్‌జారీ చేశారు. ఈ మేరకు చెన్నై పోలీసు కమిషనర్,నెల్లూరు జిల్లా ఎస్పీకు ఆదేశాలు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే 2022ఏప్రిల్ 19న నెల్లూరు జిల్లా పెద్దపడుగుపాడుకు చెందిన మెహ్మద్ పర్వీన్‌కు 65,100 24శాతం వడ్డీతో తీర్పు వెలువడిన 45రోజుల్లోగా చెల్లించాలని సహారా సొసైటిని ఆదేశిస్తూ కోర్టు తీర్పు వెలువరిచింది. తీర్పు వెలువడి సుమారు రెండేళ్లు గడుస్తున్నా ఆదేశాలు పాటించకపోవడంతోసహారా సొసైటీ చెన్నై రీజనల్ మేనేజర్,నెల్లూరు బ్రాంచ్ మేనేజర్‌లకు అరెస్టు వారెంట్లు జారీ చేశారు.

## చెరువు ఆక్రమణ...పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు



**వరికుంటపాడు, మార్చి 14,(ప్రభాతవార్త :** మండలంలోని వేంపాడు గ్రామంలో ఉన్న చెరువును కొంత మంది వ్యక్తులు తమ రాజకీయ పలుకుబడితో దేవాలయాల నిర్మాణాల పేరిటా ఆక్రమించేందుకు రంగం సిద్ధంచేశారు. గ్రామంలోని సర్వే 254 లో సుమారు 66.25 ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉండగా కొంత మంది ఆ చెరువు అలుగు ప్రాంతంలో చదును చేసి దేవాలయాలను నిర్మాణాలు చేపట్టేందుకు శ్రీకారం చుట్టారనీ,అలాగే కొంత మంది వ్యక్తులు తమ పొలాల్లో సుమారు 20 ఎకరాలకు పైగా ఇప్పటికే ఆక్రమించి ఉన్నారు. గుడి నిర్మాణం కోసం చదును చేసిన ప్రాంతం ఎస్సీ కాలనీ కు అతీ సమీపంలో ఉండడం వలన ఇబ్బందులు వస్తాయనీ అంటున్నారు. ఇళ్ళకు అతీ సమీపంలో కొంత మంది అధికార పార్టీ నేతలు తమపై అక్కసుతోనే ఇక్కడ భూములను ఆక్రమించి,గుడులు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఎక్కువ శాతం ప్రజలు బర్రెలు,గొర్రెలు పెంచుకొని జీవనం సాగిస్తున్నారనీ కానీ అలుగు ప్రాంతంలో కట్టడాలు చేపడితే జీవాలు నీటి కోసం వెళ్ళిన అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉందనీ ఎస్సీ కాలనీ వాసులు వాపోతున్నారు. కాబట్టి ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి చెరువు ఆక్రమణలను అడ్డుకోవాలనీ ఎస్సీ కాలనీ వాసులు కోరుతున్నారు.

## శ్రీ చైతన్య స్కూలులో సరస్వతి పూజ



**అల్లూరు, మార్చి 14 ప్రభాతవార్త :** అల్లూరులోని నార్తు మోపూరు శ్రీ చైతన్య విద్యాసంస్థలలో గురువారం 10వ తరగతి విద్యార్థులతో సరస్వతి పూజా కార్యక్రమాన్ని ఈ విద్యాసంస్థల డైరెక్టర్ ఖాజారంతుల్లా, కరస్పాండెంట్ శివకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులచే సరస్వతి పూజా కార్యక్రమాన్ని చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎంఇవో రవీంద్ర సరస్వతి పూజా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఖాజారంతుల్లా మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థలలో స్కూలు, కళాశాల, డిగ్రీ కళాశాలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు మెరుగైన విద్యనందించేందుకు తమ విద్యాసంస్థలు రాజీపడలేదని తెలిపారు. చుట్టుపక్కల మండలాల్లోనే మా విద్యాసంస్థకు ప్రత్యేక గుర్తింపు తెచ్చామన్నారు. 10వ తరగతి విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆహ్వానం మేరకు విచ్చేసిన డిఎస్ఆర్ ట్రస్ట్ అడ్మిన్ మేనేజర్ అనిల్‌కుమార్‌రెడ్డి, ట్రస్ట్ ప్రిన్సిపాల్ శ్రీలత, స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌ఛార్జ్ రామచంద్రయ్య, ఆర్‌కెజెసి విశ్రాంత ఉపాధ్యాయులు కొప్పు శ్రీనివాసులు, ఆర్‌కెజెసి సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసగుప్త, శ్రీ చైతన్య కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోషకాహారంతో రక్తహీనత దూరం



**రాపూరు, మార్చి14(ప్రభాతవార్త :** మంచి పోషక విలువులు కలిగివున్న ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను దూరం చేయవ చ్చునిరాపూరు ఐసిడిఎస్ సిడిపిఒ సునంద తెలిపారు. పోషణ్ ఫక్వాడా కార్యక్రమంలో బాగంగా గురువారం రాపూరులోనికొత్తపేట అంగన్‌వాడీ కేంద్రం లో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గర్భిణీలు,బాలింతలు,చిన్నారులకు పోషకాహార లోపం వల్ల తలెత్తే సమస్యలను వివరించారు. ప్రతి ఒక్కరు అంగన్‌వాడీ కేంద్రాలలోఇచ్చే పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ రాపూరు సెక్టార్ సూపర్‌వైజర్ శారదా దేవి,అంగన్‌వాడీ కార్యకర్తలు స్వర్ణ ,ప్రమీలా, ఎస్.కె.మోహతాజ్,ఎస్‌డి ఆసిఫా, సి.రమాదెవి, రాజమ్మ, సునీత, సహాయకులుకల్పన,జకీరా, పలువురు గర్భవతులు, బాలింతలు పాల్గోన్నారు.

## కురుగోండ్ల లక్ష్మీప్రియకు ఎమ్మేల్యే టికెట్ ఖరారు పట్ల సంభరాలు



**రాపూరు,మార్చి14(ప్రభాతవార్త :** వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మేల్యే కురుగోండ్ల రామకృష్ణ కుమార్తె లక్ష్మీప్రియను తెలుగుదేశం పార్టీ ఎమ్మేల్యే అభ్యర్థిగా ప్రకటించడం పట్ల ఆ పార్టీ నేతలు గురువారం సాయంత్రం రాపూరులో సంభరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు బస్టాండ్ సెంటర్‌లో బాణసంచాలుకాల్చీ,స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. త్వరలో జరగబోయే ఎన్నికలలో వెంకటగిరి నియోజకవర్గంలోఉన్నత విద్యావంతురాలైన కురుగోండ్ల లక్ష్మీప్రియ అఖండ మెజారిటీతో గెలుపోందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

## ఆరోగ్యానికి మంచి పౌష్టికాహారం ఎంతో అవసరం



**చుట్టుపాళెం(రాపూరు),మార్చి14(ప్రభాతవార్త :** మంచి ఆరోగ్యానికి మంచి పౌష్టికాహారం ఎంతో అవసరమని వేపినాపి సెక్టార్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సౌజన్య తెలిపారు. గురువారం రాపూరు మండలంలోని చుట్టుపాళెం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలలో పాల్గోని చిన్నారుల ఎత్తు బరువులను చూశారు. ప్రతి ఒక్కరు మంచి ఆహారం తీసుకోని ఆరోగ్యవంతులగా వుండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఆర్.యశోద, పి.సుభాషిణి,పి.రత్నమ్మ, పలువురు గర్భవతులు, బాలింతలు పాల్గోన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలలో మంచి పౌష్టికాహారం



**ఓబులాయపల్లి(రాపూరు),మార్చి14(ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాలలో మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని చిన్నారులకు,గర్భవతులకు,బాలింతలకు అందిస్తున్నట్లు గోనుపల్లి సెక్టార్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మీ తెలిపారు. గురువారం రాపూరు మండలంలోని ఓబులాయపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం లో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు, గర్భవతులకు,బాలింతలకు,అంగన్‌వాడీ కేంద్రాలలో ఎన్నో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గర్భవతి,బాలింత ఈ ఆహారాన్ని తీసుకోని ఆరోగ్యంగా వుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు ,బాలింతలు, గర్భవతులు పాల్గోన్నారు.

## వైయస్ఆర్ చేయూత ద్వారా మండంలో రూ.20.54 కోట్లు



**రాపూరు,మార్చి14(ప్రభాతవార్త :** వైయస్ఆర్ చేయూత పథకం ద్వారా రాపూరు మండలంలోని 10,957 మంది మహిళలకు నాలుగు విడతలలోరూ.20.54 లక్షల రూపాయిలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వారి ఖాతాలలో జమ చేసినట్లురాపూరు మండల సీనియర్ వైసిపి నాయకుడు పాపకన్ను మధుసూధన్ రెడ్డి తెలిపారు. రాపూరు యంపీడీఓ కార్యలయం ఆవరణలో గురువారం నాల్లవ విడత వైఎస్స్ఆర్ చేయూత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనచేయూత పథకం కింద మండలానికి 2,905 మందికి మంజూరైన రూ.5.44 కోట్ల రూపాయిల చెక్కునుఆందజేశారు. ఈ సందర్భంగా ఆయేన మాట్లాడుతూ 45 సంవత్సరాలు దాటిన మహిళలకు ఒక్కోక్కరిగి రూ.18,500 చోప్పునముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి నేరుగా వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. రాపూరుమండలంలో తోలి విడతలో 2,477 మంది మహిళలకు రూ.4.64 కోట్లు, రెండవ విడతలో 2,680 మందికిరూ.5.02 కోట్లు, మూడవ విడతలో 2,895 మందికి రూ.5.42 కోట్లు, 4వ విడత 2,905 మందికి గాను రూ.5.44 కోట్లు చోప్పున మొత్తం 4 విడతలలో 10,957 మందికి రూ. 20.54 కోట్ల రూపాయిల నిధులు ఎటువంటిలంచాలకు తావు లేకుండా నేరుగా వారి ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు. ఈ విధంగా చెప్పిన మాట ప్రకారంనిధులు నేరుగా వారి ఖాతాలో వేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని వచ్చే ఎన్నికలలో తిరిగి ఓటుద్వారా ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. వెంకటగిరి నియోజకవర్గంలో నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని అఖండమోజారిటితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాపూరు సర్పంచ్ భూపతి జయమ్మ, వెలుగు ఎపియం మాధవి, జెసిఎస్ కన్వీనర్ దందోలునారాయణ రెడ్డి, వైస్ యంపీపీ పోలంరెడ్డి పెంచల రెడ్డి, పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ నెల్లూరు రవీంద్రా రెడ్డి,తిరుపతి జిల్లా మైనారిటీ కార్యదర్శి డాక్టర్ ఖాధర్ భాషా,నాయకులు దుగ్గిరెడ్డి నారసింహ రెడ్డి, బోడ్డు మధుసూధన్ రెడ్డి, పుట్టంరెడ్డి క్రిష్ణా రెడ్డి, గడ్డం వెంకటరమణా రెడ్డి,రేవూరు వరబాబు, అబ్దుల్ ఘని, పలువురు వైసిపి నాయకులు,పెద్ద ఎత్తున పోదువు మహిళలు పాల్గోన్నారు.

## చిరంజీవి యువత ఆధ్వర్యంలో పరీక్షా కిట్స్‌పంపిణీ



**బుచ్చి మార్చి14 (ప్రభాతవార్త :** మండలంలోని దామరమడుగు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు ఈగి సురేష్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షాకిట్స్(ప్యాడ్స్,పెన్నులు, పెన్సిల్స్, స్కేలు)లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతు తాను చిన్నతనంలో విద్యాభ్యాసం చేసిన పాఠశాలలోని విద్యార్థులకు మంచి చేయ్యాలనే ఉద్దేశ్యంతో నేడు ఈ కిట్స్ పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు. కిట్స్ అందుకున్న విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉతీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేసిన వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, వెంకటసుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్కపాళెంలో పౌష్టికాహార వారోత్సవాలు



**బుచ్చి మార్చి 14 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని ఇస్కపాళెం -3 సచివాలయం పరిధిలో ఉన్న వడ్డిపాళెం, అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. సూపర్‌వైజర్ల శకుంత ఆధ్వర్యంలో ఈ ప్రోగ్రామ్ నిర్వహించారు. సున్నా నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు ప్రతి నెల బరువు,ఎత్తు తీయాలని ఆమె సూచించారు. బరువు తగ్గి, ఎత్తులేని పిల్లల పట్ల ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఆమె వివరించారు. ఈ సందర్భంగా బాలామృతం, పిండి వంటలు ఎల్లా చేసుకోవాలో ఎలా ఎంత వాడాలో మదర్స్‌కు అవగాహన కల్పించారు. బాలామృతంతో కొన్ని పిండి వంటలు చేసి ఎగ్జిబిషన్‌లో పెట్టించారు. ఈకార్యక్రమంలో తల్లులు, అంగన్ వాడీ వర్కర్లు పాల్గోన్నారు.

## సర్వేపల్లిలో వార్ వన్‌సైడ్



**పొదలకూరు మార్చి 14 ప్రభాతవార్త :** ఎన్నికల సైరన్ మోగేందుకు సిద్ధంగా ఉన్న తరుణంలో ఆయా నియోజకవర్గాలలో పార్టీల పోటీ అభ్యర్థులు డీ అంటే ఢీ అనే పరిస్థితులు నెలకొన్న వాతావరణంలో నేటికి సర్వేపల్లి నియోజక వర్గంలో టిడిపి అభ్యర్థి ఎవ్వరు అన్న ప్రశ్నకు ఇప్పటికి సమాధానం దొరక లేదు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా 2 వ జాబితా పోటీ అభ్యర్థుల జాబితా విడుదల చేసిన నేపద్యంలో సర్వేపల్లిలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేరు కనపడకపోవడంతో సర్వేపల్లి టిడిపిలో నిరుత్సాహం,అయోమయం పరిస్థితులలో పార్టీనాయకులు కార్యకర్తలు సోమిరెడ్డి అబిమానులు కొట్టుమిట్టాడుతున్నారు. ఇది ఇలా ఉంటే సర్వేపల్లి నియోజకవర్గంలో 5 మండలాలలో రోజుకో గ్రామంలో పంచాయితీలలో బలమైన నాయకుడ్ని చెర్చుకుంటు వైసిపిలోకి ఆహ్వానిస్తు బలం పెంచుకుంటు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఉరకలేస్తు పయనిస్తున్నారు. దీంతో సర్వేపల్లిలో వారు వనసైడ్....డిసైడ్ అంటు ప్రచారం ఉపందుకుంది. రాష్ట్రంలో ప్రధాన పార్టీలు నిర్వహించిన సర్వేలలో నెల్లూరు జిల్లాలో సర్వేపల్లి వైసిపికి గ్యారెంటీ సీటు అంటు లెక్కలు పక్కాగా తేల్చడంతో టిడిపి అధిష్టానంలో లెక్క తేల్చలేని పరిస్దితి ఎదురైంది. రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రిగా ఉన్న సర్వేపల్లి ఎమ్మేల్యే కాకాణి గోవర్దన్‌రెడ్డి ని ఢీకోనేందుకు సోమిరెడ్డి ఎట్టి పరిస్దితితులలో ఎదుర్కోలేడనే నిజాన్ని సర్వేలు బహిర్గతం చేయడంతో తెలుగుదేశం పార్టీ అధిష్టానం విడుదల చేసిన జాబితాలో సోమిరెడ్డి స్దానం కనుమరుగైపోయింది. రాష్ట్ర వ్యాప్తంగా సర్వేలు నిర్వహించిన వైసిపి పార్టీ నెల్లూరు జిల్లాలో గెలుపొందే ఎమ్మేల్యేలలో మొదటి స్దానం సర్వేపల్లి కాకాణి గోవర్దన్‌రెడ్డిగా ఖరారు చేయడంతో వైసిపి అధిష్టానం సర్వేపల్లిపై కనీసం మాటకూడా మాట్లాడడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్దులలో దాదాపు 50 మంది సిటింగ్ ఎమ్మేల్యేలను మార్చిన పార్టీ ఆ ఆలోచనలోనే జగన్‌మోహన్‌రెడ్డి సర్వేల ఆదారంగా లెక్కలు గణిస్తుంటే ఒక్క నెల్లూరు జిల్లాలో సర్వేపల్లి మాత్రం అందుకు బిన్నంగా ఉంది. దీంతో కాకాణికి గ్యారెంటీగా అదిష్టానం గెలుపు జాబితాలో వేసుకుంది. ఈ విషయం ఇట్లా వుంటే ఒక పక్క సర్వేపల్లి నియోజకవర్గంలో రోజురోజుకి వైసిపిలో చేరు వారి సంఖ్య గణనీయంగా పెరగడంతో కాకాణి గోవర్ద న్‌రెడ్డి గెలుపు లక్ష్యంగా కాకుండా మెజార్టీయే ద్యేయంగా పయని స్తున్నారు. మరోవైపు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సీటు ఎవ్వరికో అర్దం కాక నియోజకవర్గంలోనే తెలుగుదే శం కార్యకర్తలు అభిమానులు టిడిపి తరపున ఎవ్వరు పోటి చేస్తారు ఎందుకు అని సోమిరెడ్డి పేరు ఖరారు కావడంలేదని నిలదీస్తుంటే ఆవేశంతో ఆగ్రహంతో అర్దంకాని పరిస్దితిలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆప్రశ్నకు సమాధానం చెప్పలేకపోతున్నారు. దీంతో సర్వేపల్లి టిడిపి శ్రేణులలో ఆయోమయం నెలకొంది. ఇటీవల కాలంలో అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కాకాణి గోవర్దన్‌రెడ్డికి ఫోన్ చేసి 50 వేలు మెజార్టీ దాటితే మరోసారి వచ్చే వైసిపి ప్రభుత్వంలో మంత్రి సీటు ఖాయమని భరోసా ఇచ్చినట్లుగా బోగట్ట! ఇది ఇలా వుంటే టిడిపి శ్రేణులలో ఆందోళనకు గురైన కార్యకర్తలు నిత్యం సోమిరెడ్డికి అలాగే సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త రాజగోపాల్‌రెడ్డికి ఫోన్ ద్వారా ప్రశ్నలు వేస్తు పోటీ ఎవ్వరు అంటు వారిని నిలదీస్తున్నట్లుగా సమాచారం. టిడిపి శ్రేణులలో ఇటువంటి అయెమయ పరిస్థితితులలో తెలివిగా కాకాణి గోవర్దన్‌రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలను వైసిపిలో చేర్చుకునేందుకు విశ్వవ ప్రయత్నాలు చేస్తు టిడిపి సర్వే చేసిన రిపోర్టులు చూపిస్తు గెలుపు కాకాణిదే! మరలా వైసిపి ప్రభుత్వమే వచ్చేది అంటు భరోసా ఇస్తు వైసిపి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. కాకాణి గోవర్దన్‌రెడ్డి తన ఆత్మీయ సమావేశంలో వైసిపి నాయకులతో కార్యకర్తలతో కాకాణి అభిమానులతో మాట్లాడుతు గెలుపు గ్యారంటీ కాని తొలి క్యాబినెట్‌లో మంత్రి పదవిని పొందాలంటే మెజార్టీ ప్రధాన అంశమని జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలుపొందడమే ద్యేయంగా మనం పనిచేయాలని కార్యకర్తలకు దిశనిర్దేశాన్ని ఇస్తు ఎప్పటికప్పుడు వైసిపి శ్రేణులు ప్రోత్సహిస్తున్నాడు. నెల్లూరు ఎంపిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డి కాకాణి గెలుపు గ్యారెంటీ అనే విషయం తెలుసుకొని ఆయన అండదండలన్ని పూర్తిగా అందిస్తారని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దగ్గర కాకాణి గోవర్దన్‌రెడ్డికి ఎంతో ప్రాముఖ్యత ఉందని భరోసా ఇచ్చి మెజార్టీవే లక్ష్యమని గెలుపు డిసైడ్ అయిపోయిందని పార్టీ అదిష్టానం సర్వేలో బహిర్గతం అయిందని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆంతరంగికుడు విజయసాయిరెడ్డి కాకాణి గోవర్దన్‌రెడ్డికి చెప్పి మెజార్టీ కోసమే ప్రయత్నించమని ఇందుకు తమ సహాయ సహాకారాలు ఉంటాయని భరోసా ఇచ్చారని సమాచారం. ఏదిఏమైనా కాకాణి మెజార్టీ కోసం ప్రయత్నిస్తుంటే ఆయనకు పోటీ అభ్యర్ధి ఎవ్వరు తెలియని అయెమయ పరిస్ధితి ఇప్పటి వరకు ఇంచార్జిగా ఉన్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి పార్టీ టికెట్ ఖరారు చేయకపోవడం వల్ల సర్వేపల్లి లో కాకాణితో తలపడే వారు ఎవ్వరో అర్దం కాని పరిస్ధితి . ఇది ఇలా ఉండడం వల్ల కాకాణి గెలుపు గ్యారెంటీ అనేది తెలిసిన సత్యమని అందరు భావిస్తున్నారు.

## టీడీపీని ఆశీర్వదించండి- సోమిరెడ్డి విజ్ఞప్తి



**మనుబోలు, మార్చి 14, ప్రభాతవార్త :** 2024 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని రాష్ట్ర మాజీ వ్యవసాయ మంత్రి, టీడీపీ ప్యాలెట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మండలంలోని చెరుకుమూడి గ్రామంలో గురువారం సాయంత్రం బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఆ గ్రామ టీడీపీ నాయకులు మేడికొండ శ్రీహరినాయుడు, దొడ్డపనేని రాజానాయుడు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమానికి విచ్చేసి గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచి పలు చోట్ల మాట్లాడారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ తనకు రెండో విడత జాబితాలో టిక్కెట్ ప్రకటించకపోవడం ఒక్కింత నిరాశగా ఉందని, అయినప్పటికి మూడో విడత వస్తుందని తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గం 175 నియోజకవర్గాల్లో అన్యాయాలు, అక్రమాలకు టాప్ 5 ర్యాంకులో ఉందని, తనను గెలిపించేందుకు కార్యకర్తలు, నాయకులు ఎదురు చూస్తున్నారని అన్నారు. కాకాణికి చరమగీతం పాడి టీడీపీ నాయకులు భావిస్తున్నారని చెప్పారు. ఎలాగైనా నన్ను గెలిపించేందుకు పట్టుదలతో ఉన్నారని, 1994 ట్రెండ్ కనిపిస్తుందని, ఇంత గొప్ప మార్పు వచ్చింది ఇలా ఉంటుందని అనుకోలేదని సోమిరెడ్డి తెలిపారు. జగనన్న కాలనీలో గిరిజన ఇళ్లు నాశిరకంగా నిర్మించి దోపిడి చేశారని సోమిరెడ్డి విమర్శించారు. ముస్లింలు, దళితులపై జరిగిన దాడుల గురించి కాదిది దోపిడికి అనర్థం అన్నారు. పలు చోట్ల కాకాణి గోవర్ధన్‌రెడ్డి సెల్‌ఫోన్‌లో వాయిస్‌ను వినిపించారు. జనసేన నాయకులు పి.సురేష్‌నాయుడు మాట్లాడుతూ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి రాబోవు ఎన్నికల్లో 30వేల నుండి 35 వేల ఓట్లతో గెలుస్తారని జోష్యం చెప్పారు. అయితే ఇలాంటి నాయకుడు పేరు రెండో విడతలో కూడా టిక్కెట్ ప్రకటించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. కాకాణిని ఓడించే సత్తా ఉన్న నాయకుడు అని కొనియాడారు. నియోజకవర్గంలో అన్ని సమస్యలు ఎరిగిన వ్యక్తి అని ఇలాంటి వ్యక్తికి మూడో విడతలో ఖచ్చితంగా టిక్కెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముందుగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గ్రామాల్లోకి రాగానే దొడ్డపనేని రాజానాయుడు, మేడికొండ శ్రీహరినాయుడు ఆధ్వర్యంలో బ్రహ్మరథం పలికారు. గ్రామమంతా పలు చోట్ల పెద్దఎత్తున ప్లెక్సీలు పెట్టి సోమిరెడ్డికి పూల వర్షం కురిపించి హారతులు పట్టారు. అలాగే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పలువురు వృద్ద మహిళలకు శాలువాలు కప్పారు. బాణసంచా శబ్దాలు తీన్మార్ మేళం,డిస్కో శబ్దాలతో ఊరేగింపుగా ప్రదర్శనగా సోమిరెడ్డి గ్రామమంతా సందడిగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేడికొండ రామానాయుడు, దొడ్డపనేని రామానాయుడు, మాజీ కనుపూరు కాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ మస్తాన్‌నాయుడు, కూరపాటి రమేష్, బి.రత్నం, బాబులు, బొలిగర్ల వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, మండల నాయకులు గాలి రామకృష్ణారెడ్డి, మానుగుంట సుధాకర్‌రెడ్డి, పి.రామ్‌మోహన్‌రెడ్డి, వై.కోదండరామిరెడ్డి, ఎస్‌కె అమీర్ భాషా, ఆంజనేయులు, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాపు నేతకు ఘన నివాళులు



**బిట్రగుంట, మార్చి 14 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీలోని బోగోలు గ్రామానికి చెందిన రాష్ట్ర యువకాపునాడు మహిళా అధ్యక్షురాలు మెతుకు రాజేశ్వరి భర్త స్వర్గీయ మెతుకు రమేష్‌కు గురువారం పలువురు కాపు నేతలు ఘన నివాళులర్పించారు. బోగోలులోని మెతుకు రమేష్ స్వగృహంలో జరిగిన ఉత్తరక్రియలలో కాపు ఉద్యమ నాయకులు పాల్గొని రమేష్ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా కాపు సంఘం ప్రధాన కార్యదర్శి వేల్పూరు శ్రీనివాసరావు, మాజీ పోలీస్ ఉన్నతాధికారి విజయ్‌కుమార్, జెఏసి అధ్యక్షుడు చందు జనార్ధన్, జెఏసి నాయకులు రాఘవయ్య, కొక్కిరాల సంజీవ్, మార్కండేయులు, రామిశెట్టి వెంకట సుబ్బారావు ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామిశెట్టి వెంకట సుబ్బారావు, జిల్లా, నియోజకవర్గంలోని పలు కాపు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఆర్‌లో టెక్నోప్లస్ 2కె24



**బిట్రగుంట, మార్చి 14 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతల గ్రామంలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 28వ తేదిన టెక్నో ప్లస్ 2కె24 టెక్నికల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎన్.రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ కార్యక్రమంలో పేపర్ ప్రజంటేషన్, పోస్టర్ ప్రజంటేషన్, ప్రాజెక్టు ఎక్స్‌పో వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిద్వారా విద్యార్థిని, విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకత, విశ్లేషణ వంటి గుణాలను వెలికితీసేందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. అంతకుముందు ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎవో రమణారెడ్డి, కన్వీనర్ కృష్ణచైతన్య, ఆర్గనైజర్లు వి.సునీల్‌రెడ్డి. పి.వి.రామ్‌కుమార్, ప్రసాద్‌రెడ్డి, కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ 11వ ఆవిర్బావ వేడుకలు



**కావలి రూరల్, మార్చి 14 ప్రభాతవార్త** జనసేన పార్టీ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు కావలి జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం ఆ పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ ఉద్యమపురిటి గడ్డ తెలంగాణాలోని హైదరాబాద్‌లో ఇదే రోజున పవన్‌కళ్యాణ్ పార్టీ స్థాపించారన్నారు. జనసేన పార్టీ 10 సంవత్సరాలు పూర్తి చేసుకుని 11వ సంవత్సరంలోకి ఇంతింతై వటుడింతై అన్నట్లుగా దినదినాభివృద్ధి చెందుతూ తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా జాతీయ స్థాయిలో జనసేన పార్టీ ప్రస్థావన లేకుండా రాజకీయాలు లేవు అన్న విధంగా పార్టీని బలోపేతం చేయడం జరిగిందన్నారు. అందులో నన్ను భాగస్వామ్యం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కావలిలో జనసేన పార్టీ బలోపేతానికి నాతో పాటు కృషి చేసిన జనసేన నాయకులకు, వీర మహిళలకు, జనసైనికులకు ధన్యవాదాలు తెలిపారు. కావలిలోని అతి పెద్ద పార్టీ కార్యాలయంలో ఆవిర్బావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా వుందన్నారు. జనసేన పార్టీ కోఆర్డినేటర్ సుధీర్, పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి, జనసేన పార్టీ నాయకులు ఆలా శ్రీనాథ్, వెంకయ్య, వెంకటేష్, మస్తాన్, కృష్ణయ్య, చంటి, జాని, జిలానీ, రమణయ్య, షమ్మి, నాని, వీర మహిళలు లక్ష్మి, కవిత, సాహితి, గౌసియా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కావలి నియోజకవర్గ అభివృద్దే పసుపులేటి ధ్యేయం



**కావలి రూరల్, మార్చి 14 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గ అభివృద్దే పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ ధ్యేయమని దాని కోసం శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని పసుపులేటి సుధాకర్ సతీమణి పసుపులేటి సుగుణమ్మ తెలిపారు. కావలి మున్సిపార్టీ పరిధిలోని 3వ వార్డులో గురువారం పసుపులేటి సుగుణమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి రానున్న ఎన్నికలలో ఇండిపెండెంట్ అభ్యర్ధిగా కావలి నియోజకవర్గంలో పోటీ చేస్తున్న పసుపులేటి సుధాకర్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరుతూ ప్రచారం కొనసాగించారు. వార్డులోని ప్రజలు తామంతా పసుపులేటి సుధాకర్ వెంటే వుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పసుపులేటి సుగుణమ్మ మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో నిస్వార్ధంగా పది సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కరు గుర్తుంచుకుని పసుపులేటి సుధాకర్‌ను ఆశీర్వదించాలని కోరారు. కరోనా వంటి కష్టకాలంలో ఇంటింటికి చేతనైన సాయం అందించామన్నారు. ఎమ్మెల్యే అయితే మరింత సామాజిక కార్యక్రమాలు చేపట్టవచ్చునని తెలిపారు. స్వతంత్ర అభ్యర్ధిగా బరిలో వున్న పసుపులేటి సుధాకర్‌కు అండగా వుండాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీం పసుపులేటి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితురాలిని ఆదుకున్న చిన్నారి హిమశ్రీ



కావలి రూరల్, మార్చి 14 ప్రభాతవార్త కావలి పట్టణం వైకుంఠపురంలో గత మూడు నెలల క్రితం ఆటో ప్రమాదంలో గాయపడి ఇంటికే పరిమితమైన వృద్ధురాలు షేక్ షాదాదికి కావలి పట్టణానికి చెందిన చిన్నారి జి.హిమశ్రీ నాన్న జి.విద్యాసాగర్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం సంయుక్త సేవా సంస్థ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ గత మూడు నెలలుగా తిండి లేక ఇబ్బందులు పడుతున్నానని నిత్యావసర వస్తువులు అందజేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాది మల్లి సూర్యనారాయణ మాట్లాడుతూ షాదాది మూడు నెలలుగా తిండి లేక అవస్థలు పడుతున్నారని తెలిసిన వెంటనే సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర దృష్టికి తీసుకొని వెళ్లగా విద్యాసాగర్ పుట్టిన రోజును పురస్కరించుకుని వారి కుమార్తె హిమశ్రీ నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం అందజేసి మానవత్వం చాటుకున్నారని తెలిపారు. విద్యాసాగర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి చర్యలు



**సైదాపురం, మార్చి 14, ప్రభాతవార్త** మండలంలో రెవెన్యూ శాఖకు సంబంధించి ప్రజలకు ఎటువంటి సమస్యల ఉన్నా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం వివిధ సమస్యలపై ప్రజల వద్ద నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొని రావాలని, వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రధానంగా భూ సమస్యలు, రహదారి సమస్యలు, తాగునీటి సమస్యలు ఏవైనా ఉంటే అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన



**వరికుంటపాడు, మార్చి 14, ప్రభాతవార్త** : అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా జగనన్న పాలన సాగిస్తున్నా రనీ, అందులో భాగంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యాక్రమాన్ని నిర్వహించి, ప్రతి గ్రామంలో లక్షల రూపాయలతో అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు వేంపాడు గ్రామ సర్పంచ్ తాతపూడి విజయమ్మ అన్నారు. గురువారం వేంపాడు పంచాయతీ లోని ఎస్సీ కాలనీలో 10.9 లక్షల రూపాయల గడప గడపకు సంబందించిన నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల కు సర్పంచ్ తాతపూడి విజయమ్మ శంకుస్థాపన చేశారు. అలాగే వెంగమాంబపురం లో 9.5 లక్షల తో సీసీ రోడ్లను నిర్మిస్తున్నట్లు ఆమె తెలిపారు. తమ గ్రామా భివృద్ధికి సహకరించిన ఉదయగిరి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో స్థానిక వైకాపా నేతలు చెనికల ఆవులయ్య, తాతపూడి అబ్బులేమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఈఐఎల్ఎనర్జీలో ఘనంగా జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు వేడుక



**తోటపల్లిగూడూరు, మార్చి 14, ప్రభాతవార్త** జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు వేడుక ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ కార్యాలయంలో గురువాం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెన్‌కో చీఫ్ ఇంజనీర్ ఓఅండ్ఎం కే.సుధీర్ బాబు మాట్లాడుతూ భద్రత విషయంలో ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఆదర్శవంతమైన రికార్డును ప్రశంసించారు. ప్రపంచ స్థాయి భద్రతా ప్రమాణాలు పాటిస్తూ అచంచలైన అంకితభావంతో ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇతరులకు రోల్ మోడల్‌గా నిలిచిందని కొనియాడారు. ఈ వేడుక సందర్భంగా అత్యున్నత భద్రతా ప్రమాణాలను పాటించడంలో నిలకడగా నిబద్ధతను ప్రదర్శించిన ఉద్యోగులు, సహచరులకు సర్టిఫికేట్లు, అవార్డులు పంపిణీ చేశారు. కంపెనీ సీఈఓ రాఘవ్ త్రివేది విజేతలను అభినందించారు. కంపెనీ విజయానికి అత్యంత ప్రధానమైన భద్రత పట్ల వారి అంకితభావాన్ని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఓఅండ్ ఎంహెడ్ సునీల్ కుమార్ గుప్తా, విభాగాధిపతులు హెచ్ఓడీ ఉద్యోగులు, సహచరులు పాల్గొన్నారు.

## క్రీడలు చదువుకు ఆటంకం కాదు



**కోవూరు, మార్చి 14 ప్రభాతవార్త** : ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి చదువుతో పాటు ఆటల పట్ల దృష్టి సారిస్తే మానసిక పరిపక్వతతో పాటు చురుకుతనం ఉంటుందని , వీటి ద్వారా మంచి ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని ప్రధానోపాధ్యాయురాలు ఇందిరాదేవి తెలిపారు. కోవూరు మండలం గుమ్మల దిబ్బ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని పులిగొండ్ల దీక్ష ఇటీవల సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికై జాతీయ స్థాయి పోటీల్లో ఛీత్తీస్‌ఘడ్‌లో పాల్గొన్నారు. ఈ మేరకు గురువారం దీక్షకు పాఠశాల క్రీడాప్రాంగణంలో యాజమాన్యంతో పాటు గ్రామస్తులు కూడా పౌర సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మధుసూదన్‌రావు, పీఈటీ అజయ్‌లు విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేలా దృష్టి సారించారని, తమ పాఠశాల పేరు జాతీయ స్థాయిలో నిలిపేందుకు వీరు చేసిన కృషి ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మధుసూదన్‌రావు మాట్లాడుతూ తమ సర్వీస్‌లో ఇప్పటికే అధిక సంఖ్యలో విద్యార్థులను క్రీడాకారులుగా తయారు చేసి క్రీడా కోటాలో అనేక మంది ఉద్యోగాలు కూడా పొంది ఉన్నారన్నారు. క్రీడలు చదువుకు ఎప్పుడూ ఆటంకం కాదన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల దృష్టి సారిస్తే వారిలో చురుకుదనం కూడా ఘననీయంగా పెరిగేందుకు అవకశం ఉంటుందన్నారు. పాఠశాల విద్యార్థిని దీక్ష ప్రత్యేకంగా పట్టుదలతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఈ పాఠశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింప జేసిందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జున్‌రావు, పీఈటీ అజయ్, విద్యాకమిటీ చైర్మన్ పి. స్వప్న, గ్రామ దత్తత నాయకుడు పముజుల సుధాకర్, శ్రీనివాసులు పలు సూచనలు చేశారు. అనంతరం దీక్షకు ఘనంగా పౌర సన్మానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జున్‌రావు దీక్షకు ప్రోత్సాహక నగదు బహుమతి రూ. 5వేలు అందజేయగా.. గ్రామ దత్తత నాయకుడు సుధాకర్ 3 వేలు, శ్రీనివాసులు 2 వేలు , ఇతర ఉపాధ్యాయులు కూడా దీక్షకు ప్రత్యేక ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



కోవూరు, మార్చి 14 ప్రభాతవార్త : గర్భవతులు, బాలింతలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా వారిలో పౌష్టికాహార పాళ్లు పెరుగుతాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహార వారోత్స వాలు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆమె మాట్లాడు తూ గ్రామాల్లో లభించే ఆకుకూరలు, పండ్లు, పాలు, గు డ్లలో పౌష్టికాహార పాళ్లు ఎక్కువగా ఉంటాయన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ సంపూర్ణ ఆరోగ్య కిట్లలో బలవర్ధకమైన పౌష్టికాహార పాళ్లు ఉన్నాయని, వాటిని గర్భవతులు, బాలింతలు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. అదేవిధంగా చిరుధాన్యాలలో ఐరన్ పాళ్లు ఎక్కువగా ఉన్నాయని, తక్కువ ఖర్చుతో ఎక్కువ పౌష్టికాహార విలువలు ఉన్న వంటలను వీటి ద్వారా చేసుకో వచ్చని ఈ సందర్భంగా సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క బరువు, ఎత్తు కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త ప్రశాంతి, ఆయాలు తదితరులు ఉన్నారు.

## ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలి



**కోవూరు, మార్చి 14 ప్రభాతవార్త** : రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నియమావళిని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు తప్పక పాటించాలని ఎంపీడీవో శ్రీరామాంజనేయులు అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం మండలంలోని అన్ని పంచాయతీల సచివాలయాల కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలుల్లోకి వచ్చిన తర్వాత వాటిని తూచా తప్పకుండా గ్రామాల్లో పాటించాలన్నారు. అదేవిధంగా పంచాయతీ అబి.వృద్ధికి గానూ ఇంటి పన్ను, కుళాయి పన్నుల వసూళ్లను మరింత వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డీ నాగూర్‌వలి పంచాయతీల వారీగా ప్రగతిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

## కిడ్నీ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



ఆత్మకూరు, మార్చి14, ప్రభాతవార్త :కిడ్నీ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శేషారత్నం పేర్కొన్నారు. కిడ్నీ డే సందర్భంగా గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధులపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అపోలో డయాలసిస్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కిడ్నీ వ్యాధులు వచ్చిన తర్వాత, రాకుండా ఉండేందుకు వైద్యులు పలు సూచనలు చేశారు. కిడ్నీ మార్పిడి అనివార్యమైతే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, కిడ్నీ దానం చేసే వ్యక్తి ఆరోగ్యపరిస్థితి , కిడ్నీ అవసరమైన రోగి పరిస్థితులపై వివరించారు. తాజా ఆహారాన్ని తీసుకుంటే వ్యాధులను చాలా వరకు జయించవచ్చున్నారు. విపరీతంగా మందులు వాడితే ఆ ప్రభావం కడ్నీలపై పడుతుందన్నారు. ఆర్ఎంఒ ఉషా సుందరి, ఎఒ శ్రీనివాసులురెడ్డి, ఆఫీస్ సూపరింటెండెంట్ మున్వర్, నర్సింగ్ సూపరింటెండెంట్ కృష్ణకుమారి, హెడ్‌నర్స్ ధనకుమారి, ఫైర్ డిపార్ట్‌మెంట్ హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసరావ్, ఆస్పత్రి నెఫ్రాలజిస్ట్ డాక్టర్ సనీశ్‌రెడ్డి, కిడ్నీ యూనిట్ మేనేజర్ కె.రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉలవపాడులో టీడీపీ సంబరాలు



**ఉలవపాడు, మార్చి 14, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఇంటూరి నాగేశ్వరరావు పేరు ఖరారు కావడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు గురువారం ఉలవపాడు మండలంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉలవపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు మాట్లాడుతూ టీడీపీ అభ్యర్థిగా ఇంటూరి నాగేశ్వరరావుకు టిక్కెట్ కేటాయించిన చంద్రబాబునాయుడుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందరూ కలిసికట్టుగా టీడీపీ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేసి ఇంటూరి నాగేశ్వరరావును అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కార్యకర్తలను కోరారు. ఖచ్చితంగా గెలిపించి తీరుతామని కార్యకర్తలు నినాదాలు చేశారు. అమ్మనబ్రోలు మాధవ, సుదర్శీ శ్రీనివాసులు, ఆర్.శివకుమార్, మద్దసాని మహేంద్ర, బొడ్డు ప్రసాద్, నాలం నారాయణరావు, గంట కృష్ణ, దాసరి వెంకటరావు, తొట్టెంపూడి మాల్యాద్రి, రావినూతల రమేష్, వెలిచెర్ల ప్రభాకర్, షేక్ కరీం, షేక్ బాబు, వేటగిరి ప్రసాద్, చిరుతోటి గిరి, చిరుతోటి కోటేశ్వరరావు, దగ్గుబాటి రజనికుమార్, రావినూతల నరసింహ, చక్రవర్తుల విజయకుమార్, మందాడి హనుమంతరావు, మందాడి వెంకటేష్, మందాడి వినోద్, నక్క ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మందులు వాడకంలో నిర్లక్ష్యం తగదు



**కోవూరు, మార్చి 14 ప్రభాతవార్త :** దీర్ఘకాలిక వ్యాధులతో మంచంలో ఉన్న వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడుకోవాలని డాక్టర్ నిరంజన్ సేర్కొన్నారు. కోవూరు మండలం సచివాలయం–2 పరిధిలో గురువారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బీపీ షుగర్ వంటి వ్యాధులు ఉన్నవారు మందుల వాడకంలో నిర్లక్ష్యం చూపరాదన్నారు. వివిధ రకాల వ్యాయా మం చేయడం వలన కొన్ని రోగాలను నయం చేసుకునే అవకాశం కూడా ఉందన్నారు. రోగులకు పలు సూచనలు చేశారు. ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## పౌరసత్వ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి




**కావలి, మార్చి 14 ప్రభాతవార్త** పౌరసత్వ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కావలి ట్రంకురోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం కాంగ్రెస్, వామపక్ష పార్టీల నేతలు నిరసనలు వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కావలి నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ చింతాల వెంకట్రావు, సిపిఐ నాయకులు కె.నాగరాజు, బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సిపియం నేతలు పసుపులేటి పెంచలయ్య, న్యూడెమొక్రసీ నాయకులు కరవది భాస్కర్‌లు మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజల మధ్యన మతం పేరుతో చిచ్చుపెట్టే బిజెపి విధానాలను వ్యతిరేకించాలన్నారు. పౌరసత్వ సవరణ చట్టం రద్దు చేయాలని గతంలో దేశ వ్యాప్తంగా పెద్ద ఉద్యమం నడిచిందన్నారు. దాంతో వెనక్కి తగిన కేంద్రం ఇప్పుడు ఎన్నికల సమయంలో మరలా అమలు చేస్తానని ప్రకటన చేయడం హిందువుల ఓట్ల కోసమేనన్నారు. బిజెపి ప్రభుత్వానికి ప్రజలకు పౌరసత్వం ఇవ్వడం కంటే మతం పేరుతో ఓట్లు దండుకునే దానికి ప్రాధాన్యత ఇస్తున్నారని దుయ్యబట్టారు. గత సంవత్సరం వివిధ దేశాల నుండి వచ్చిన హిందువులకు పౌరసత్వం ఇవ్వక పోవడంతో వారు దేశం విడిచి వెళ్లారన్నారు. ఇతర దేశాల నుంచి వచ్చిన ముస్లింలకు, తమిళులకు పౌరసత్వ సవరణ చట్టం ఉపయోగపడదన్నారు. బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టం ఈ దేశవాసులైన ముస్లింలు, దళితులు, ఆదివాసీలను, మహిళలను విదేశీయులుగా, కాందేశీకులుగా మార్చివేసి రెండో తరగతి పౌరులుగా తయారు చేస్తుందని విమర్శించారు. వారికి ముందుగా ఓటు హక్కు, ఆస్తి హక్కు తీసివేసి జీవించే హక్కును కాలరాయడం దారుణమన్నారు. అంతిమంగా వారందరిని కాన్సన్ట్రేషన్ క్యాంప్‌లలో బందీలుగా చేయడం జరుగుతుందన్నారు. పౌరసత్వ సవరణ చట్టం అమలు చేస్తామని ఇతర దేశాల నుంచి వచ్చిన వారికి పౌరసత్వం ఇస్తామంటున్న బిజెపి గత 9 ఏళ్ళలో 12 లక్షలకు పైగా భారతీయులు పౌరసత్వం వదులుకుని ఇతర దేశాలకు ఎందుకు వలసపోయారో చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలకు దేశ సార్వభౌత్వానికి ప్రమాదంగా వున్న పౌరసత్వ సవరణ చట్టాన్ని తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బిజెపికి వంత పాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తున్న తెలుగుదేశం, జనసేన, వైసిపి పార్టీలను ఓడించాలన్నారు.

## వాలంటీర్ కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ పంపిణీ

ఆత్మకూరు, మార్చి14, ప్రభాతవార్త : ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార దర్శకంగా ప్రజలకు చేరవేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధులా ఒల పని చేస్తున్న వాలంటీర్లు ప్రమాదవశాత్తు మృతి చెందడంతో వారి కుటుంబా లకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఒక్కొక్కరికి 5లక్షల రూపాయల వంతున మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. సంగం మండలం సిద్దీపురంలో వాలం టీర్‌గా విధులు నిర్వహిస్తూ దువ్వూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వాలంటీర్ పవన్‌క ళ్యాణ్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 5లక్షలు మంజూరైంది. దీంతో ఆ చెక్కును ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఆత్మకూరులోని క్యాంప్ కార్యాలయంలో పవన్‌కళ్యాణ్ కుటుంబ సభ్యులకు వైసిపి నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలసి అందజేశారు. మున్సిపల్ పరిధిలో 6వ వార్డు వాలంటీర్ చందా వెంకటనాగసాయి ప్రమాదవశాత్తు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు 5లక్షలు అంద జేశారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తున్న వాలంటీర్లు పవన్‌కళ్యాణ్, వెంకటసాయి మృతిచెందడం బాధాకరమని వాలంటీర్లను సొంత కుటుంబ సభ్యులుగా భావించే ముఖ్యమంత్రి జగనన్న వారి కుటుంఆన్ని ఆదుకునేందుకు వాలంటీర్ కుటుంబాలకు ఒక్కొక్కరికి 5లక్షల వంతున మంజూరు చేశారన్నారు. వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీపొట్టి శ్రీరాములు జయంతిని విజయవంతం చేయండి



**నెల్లూరు టౌన్, మార్చి 14, ప్రభాతవార్త** ఈనెల 16వ తేదీ శనివారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు వైభవంగా జరుగుతాయని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయా ల్సిందిగా జిల్లా బీసీ సంక్షేమ అధికారి వై.వెంకటయ్య కోరారు. గురు వారం ఆయన నెల్లూరులోని తన కార్యాలయంలో మాట్లాడుతూ ఈ జయంతి వేడుకలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 16వ తేదీ ఉదయం 9గంటలకు నెల్లూరు నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో ఉన్న అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులర్పించడం జరుగుతుందన్నారు. అనంతరం అక్కడ నుంచి బయలుదేరి నెల్లూరు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గల తిక్కన ప్రాంగణం మీటింగ్ హాల్ నందు ఉదయం 10.30గంటలకు జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్, ఇతర జిల్లా అధికారులచే అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు సేవలను, త్యాగాలను కొనియాడుతూ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల అలంకరణ చేసి ఘన నివాళులర్పించడం జరుగుతుందన్నారు. ఈ జయంతి వేడుకలను జిల్లాలోని ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, విద్యార్ధి సంఘాల నాయకులు, వ్యాపార సంస్థల నాయకులు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఆత్మకూరు బస్టాండ్ సమీపమున గల అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించి ఈ జయంతి వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## రైతు భరోసా కేంద్రంలోని ఎరువుల నిల్వలు పరిశీలన



సైదాపురం, మార్చి 14, ప్రభాతవార్త మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో ఉన్న ఎరువుల నిల్వలను డీఎం మార్క్‌ఫెడ్ ఎస్.పవన్‌కుమార్, మండల వ్యవసాయాధికారిణి హైమావతి గురువారం పరిశీలించారు. ఆన్‌లైన్‌లోని ఎరువుల నిల్వలకు గ్రౌండ్ లెవల్‌లో ఉన్న నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు అందించాలని ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. వ్యవసాయ శాఖ సహాయకులు రైతులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు వారికి అందేలా చూడాలని అన్నారు. రైతులకు ఇంకేమైనా ఎరువులు కావాలంటే రైతు భరోసా కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు. వారి వెంట వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## వీపిఆర్‌ని కలిసిన గంజాం



**నెల్లూరు మార్చి 14, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్రతో కలిసి, టీడీపీపీ రాష్ట్ర బీసీసెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర, నగరంలో మా గుంటలేఅవుట్‌లో ఉన్న వీపిఆర్ నివా సంలో, రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలబొక్కేని అందచేసి సన్మానించాడు. వారితోపాటు నెల్లూరు పార్లమెంటు బీసీసెల్ కార్యదర్శి గందం అంకయ్యచ, కావలి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి వేటూరి శివకుమార్, రూరల్ నియోజకవర్గం రజక సాధికార సభ్యుడు ఎం కిష్టయ్య, కొండాపురం మండలం ఉప సర్పంచ్ వేములపాడు మణి, కావలి నియోజకవర్గం సాధికార సభ్యుడు గంజాం మహేష్, కోవూరు నియోజకవర్గం సాధికార సభ్యుడు వల్లూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నారాయణతోనే పూర్తి



**నెల్లూరు మార్చి 14, ప్రభాతవార్త-వైద్యం** నగరంలో నిలిచిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పొంగూరు నారా యణ ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేస్తాడని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ సతీమని పొంగూరు రమాదేవి హామీ ఇచ్చారు. గురువారం నగరంలోని 16వ డివిజనులో బాబుష్యూరిటీ- భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో రమాదేవి పాల్గొని, ఇంటింటికి తిరుగుతూ టీడీపీ సైకిల్ గుర్తుపై ఓటువేసి నారాయణని నగర ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారాయణ సార్ వస్తేనే ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేస్తారని ప్రజలే చెప్పడం ఎంతో సంతోషంగా ఉం దని, నారాయణ మీద ప్రజలు ఎంతో నమ్మకంతో ఉన్నారని ఆమె అన్నారు. నగరాభివృద్ధి ఒక్క నారాయణ తోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో నారాయణని గెలిపించుకుంటామని స్థానికులు చెపుతున్నారని రమాదేవి ఆనందాన్ని వ్యక్తంచేశారు. మాకు ప్రజలే మీరే నారాయణ సారే గెలుస్తాడని భరోసా ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంచూరి జానకి, అంచూరి శ్రీనివాసులునాయుడు, జనసేన జిల్లా కార్యదర్శి గునుకుల కిషోర్ సతీమణి గునుకుల విజయలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారాయణలో మూత్రపిండాల పరీక్షలు




**నెల్లూరు మార్చి 14, ప్రభాతవార్త-వైద్యం** నారాయణ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రపంచ మూత్ర పిండాల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కిడ్నీ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి నెఫ్రాలజీ విభాగాధిపతి డాక్టర్ కొల్లా ప్రవీణ్‌కుమార్, సాదినేని రాఘవేంద్ర, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి హరిప్రసాద్‌రెడ్డిలు తెలిపారు. గురువారం ఆ ఆసుపత్రిలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిడ్నీ వ్యాధుల సమస్యలకు ప్రధాన కారణం మన ఆహారపు అలవాట్లేనని తెలిపారు. దేహంలో కిడ్నీల పని తీరు అద్భుతంగా ఉంటుందన్నారు. రక్తంలో ఉన్న వ్యర్థాలను వడపోసి మూత్రం రూపంలో బయటకు పంపుతాయని వారు పేర్కొన్నారు. కిడ్నీల సమస్యలు రాకుండా ఉండాలంటే మన శరీరానికి కావల్సి నంత నీరు తీసుకోవాలన్నారు. మన ఆహారపు అలవాట్లలో జంక్‌ఫుడ్‌లను తినడం వల్ల కిడ్నీలకు సమస్యలు తలెత్తుతాయన్నారు. అధికంగా ఉప్పు, చక్కెర పదార్థాలను తీసుకోవడం, నొప్పి నివారణ మందులను ఇష్టానుసారం వాడడం, మాంసాహారం, తీపి పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల మూత్ర పిండాలు దెబ్బతింటాయన్నారు. వాటిని సమపాళ్ళలో తీసుకోవాలన్నారు. ప్రతిరోజు ప్రతి ఒక్కరు వ్యాయామం చేయడం, తగినంత నీరు త్రాగడం, రాత్రి సరియైనంత నిద్ర లాంటి అలవాట్లతో మూత్ర పిండాల వ్యాధుల బారినపడకుండా జాగ్రత్త పడొచ్చన్నారు. ఈనెల 14 నుంచి వచ్చే నెల 13 వరకు ప్రత్యేక మూత్ర పిండాల పరీక్షల ప్యాకేజీని అందుబాటులోకి తెచ్చామని, మూత్ర పిండాల వ్యాధి సమస్యలున్నవారు నెఫ్రాలజీ వైద్యుల సలహా మేరకు ఈ ప్యాకేజీ సేవలను పొందవచ్చన్నారు. ఈ ప్యాకేజీలో అనేక రకాల పరీక్షలు ఉన్నాయని, రూ.2 వేల 500వందలు విలువ గల ఈ పరీక్షలు కేవలం రూ.999లకే చేయించుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నారాయణ ఆసుపత్రి ఏజీఎం చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## 68 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణీ



**కావలి, మార్చి 14 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి సహాయ నిధి కింద వైద్య ఖర్చుల నిమిత్తం చేసిన ఖర్చులకు సంబంధించి 68 మంది లబ్దిదారులకు 51 లక్షల 79 వేల రూపాయల చెక్కుల్ని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాసంలో అందజేశారు. కావలి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, బీద మస్తాన్‌రావు, వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిల చేతుల మీదుగా ఈ చెక్కుల్ని అందజేశారు. వైసిపి నాయకులు జంపాని రాఘవులు, కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జనిగర్ల మహేంద్ర యాదవ్, తాళ్ళూరు ప్రసాద్‌నాయుడు, నీలం సాయి తదితరులు పాల్గొన్నారు.

## 17న ఆర్యవైశ్యులకు ఆత్మీయ ప్రతిభా పురస్కారాల పంపిణీ



**నెల్లూరు, మార్చి14 ప్రభాతవార్త-విద్య** ఈనెల 17వ తేదీన ఆదివారం స్థానిక ఎస్‌బిఐఎస్ కళ్యాణమండపంలో జిల్లా అర్బన్ ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల అభ్యునతికోసం పాటుపడిన ఆర్యవైశ్యులకు ఆత్మీయ సేవా ప్రతిభా పురస్కారాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనునా న్నమని ఆర్యవైశ్యమహాసభ రాష్ట్ర అధ్యక్షులు ముక్కాల ద్వారకానాద్ తెలిపారు. గురువారం నగరంలోని స్థానిక కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ఆర్యవైశ్యుల్లో విశిష్ట సేవలు అందించిన వారితోపాటూ కూచుపూడి, కోలాటం, భరతనాట్యం నేర్పిస్తున్న గురువులకు, డాక్టర్లు, లాయర్లు, చార్టెడ్ అకౌంటెంట్లు, వ్యాపార, ఉన్నత విద్యల్లో ఉత్తమంగా ఉన్న వారికి ఈ అవార్డులను అదించనున్నామన్నారు. అలాగే ఆర్థికంగా వెనుకబడిన సుమారు 1000మంది ఆర్యవైశ్య జంటలకు వస్త్రదానం చేయటంతోపాటూ సత్రా యాలు చేయటం జరుగుతుందన్నారు. అలాగే రాష్ట్రంలోనే మెట్టమెదటి సారిగా ఆర్యవైశ్యుల ఆరాధ్య ధైవమైన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో వచ్చేనెల 9వ తేదీ నుండి నిత్యఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించనున్నామని పూర్తిగా ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగటం సంతోషదాయకమన్నారు. ఆర్యవైశ్య సమజా వార్షిక కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమాలను జరుపటం జరుగుతుందన్నారు. ఆర్యవైశ్యుల్లో నూతన ఒరవడిని తీసుకురావటంకోసం, అలాగే ఆర్యవైశ్యుల అన్నీ అసోసియేషన్ల సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకోవటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కుటంబ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చెయ్యాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఆర్యవైశ్య సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు కోట సూర్యనారాయణ, గౌరవాధ్యక్షులు పేర్ల సీతారామారావు, అధ్యక్షులు బైసాని జ్యోతి ప్రసాద్, అమ్మవారి దేవస్థానం చైర్మన్ శ్రీరాం సురేష్, పెంచలకుమార్, అయితా భాస్కర్, సుంకు మనోహర్, అన్నీ అసోసియేషన్‌ల ప్రముఖులు తదితరులుపాల్గొన్నారు.







## మన ప్రణాళికలు విజయం సాధించే దిశగా ఉండాలి



**కావలి, మార్చి 14 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలలో మన ప్రణాళికలు విజయం సాధించే దిశగా వుండాలని టిడిపి, బిజెపి,జనసేన ఉమ్మడి కావలి అసెంబ్లీ అభ్యర్ది కావ్య కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు కావలి నమస్కార్ సమావేశ మందిరంలో గురువారం బిజెపితో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎ.లాంటి మనస్పర్థలకు తావులేకుండా ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేద్దామని తెలిపారు. కావలి నియోజకవర్గ అభివృద్ది అన్ని రంగాలలో పరుగులు తీసేలా పాటుపడదామన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, పోతుగంటి శ్రీకాంత్, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయివిఠల్, బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, బిజెపి కావలి అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి.సత్యం, కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంచర్ల మురళీకృష్ణనాయుడు, బిజెపి నేతలు మందా కిరణ్‌కుమార్, కూరాకుల సవీంద్ర, అంచిపాక కమల, వింతా రంగారెడ్డి, పరుసు వెంకటేశ్వర్లు, మందా శ్రీనివాసులు, కటకం మనోజ్‌కుమార్, పూనూరు మాధవిరెడ్డి, బచ్చు లక్ష్మిప్రసన్న, తాళ్ళూరు నవీన్‌కుమార్, టిడిపి, బిజెపి, జనసేన నేతలు పాల్గొన్నారు. అనంతరం బిజెపి నేతలు కావ్యను సత్కరించారు.

## నడమంత్రపు సిరికి- పేదప్రజలకు పోటీ ఎమ్మేల్యే



బుచ్చి మార్చి 15 ప్రభాతవార్త త్వరలో కోవూరు నియోజకవర్గంలో జరగనున్న ఎన్నికలు నడమంత్రపు సిరికి-పేద ప్రజలకు మద్య పోటీ అని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి విమర్శించారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కట్టుబడిపాళెంలో మినరల్ వాటర్‌ప్లాంట్, రెడ్డిపాళెంలో సచివాలయం ప్రారంభం,సిసిరోడ్డు ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు చంద్రబాబునాయుడు నయవంచకుడు అని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉండి కష్టపడ్డవారిని నమ్మించి మోసం చేసి కోటీశ్వరుల వద్ద మూటలు తీసుకొని టికెట్లు ఇచ్చాడని అన్నారు. కోటీశ్వరులంతా చంద్రబాబునాయుడువైపు వున్నారు. పేద ప్రజలంతా జగన్‌మోహన్‌రెడ్డి వైపు వున్నారని అన్నారు.5 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ వారందర్ని పక్కన బెట్టి రాష్ట్రంలో కోటీశ్వరులకు టికెట్లు ఇస్తున్నాడని విమర్శించారు. కోవూరు నియోజకవర్గంలో నాపైన కోటేశ్వరరాల్ని పోటి పెట్టారని అన్నారు. డబ్బుతో ఏమైనా చేయవచ్చునని చంద్రబాబునాయుడు దీమా అని ఆయన విమర్శించారు. గత 5 సంవత్సరాలలో ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీలకు అండగా నిలబడింది జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన గుర్తు చేశారు. పేద ప్రజలకు నేను మంచి చేసి వుంటే నాకు ఓటు వేయండి అని ధైర్యంగా చెప్పే నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన ప్రశంసించారు. ప్రజలందరు మరోసారి ముఖ్యమంత్రి గా జగన్‌మోహన్‌రెడ్డిని కుర్చిలో కూర్చోపెట్టాలని చూస్తున్నారని ఆయన స్పష్టం చేశారు.కరోనా సమయంలో నాయకులు,అధికారులు,పత్రికా విలేఖర్లందరు ప్రజలలోనే ఉన్నారని ఒక్క టిడిపి వాళ్ళు తప్ప. గెలుపు అనేది ప్రజల చేతులలో ఉంది, రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబుకు సూటోకేసులు ఇచ్చి సీట్లు కొంటున్నారని అన్నారు. కోవూరు నియోజకవర్గంలో కోటీశ్వరాలు ఓటుకు 5 నుండి 10 వేల వరకు ఇస్తుంది ఆడబ్బుని తీసుకొని ఫ్యాన్‌గుర్తుకి ఓటు వేయాలని ఆయన కోరారు. ఎంత మంది ధనవంతులు వచ్చిన వైసిపినాయకుల్ని ఏమి చెయ్యలేరని అన్నారు.ఎంపిగా విజయసాయిరెడ్డికి ఒక్క ఓటు,ఎమ్మేల్యేగా నాకు ఒక్క ఓటు వేయాలని ఆయన కోరారు.రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ఆడుతున్న డ్రామాలు ప్రజలందరు చూస్తున్నారని త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో బుద్ది చెబుతారని అన్నారు.ఈకార్యక్రమంలోఎంపిడిఒ రాజ్యలక్ష్మీ, చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, మోర్ల మురళీ, కట్టుబడిపాళెం మాజీ సర్పంచ్ ఆమారి మంజుభార్గవి, ఆమారి శ్రీనివాసులు, రెడ్డిపాళెం సర్పంచ్ పత్తి వెంకట రమణారెడ్డి, కౌన్సిలర్లు కోటంరెడ్డి లలితారెడ్డి ,షేక్.షాహుల్, షేక్.షకిలాబేగం, వవ్వేరు బ్యాంకు చైర్మన్ టంగుటూరు మల్లికార్జునరెడ్డి, రూరల్ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, యానాదిరెడ్డి,నాగరాజు,శ్రీదేవి, కోటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి,యరటపల్లి శివకుమార్‌రెడ్డి,మెప్మా సిఇఒ నర్మద, ఎపిఎం లలితారెడ్డి, కౌన్సిలర్ రహమత్‌భాషా, కౌన్సిలర్ పఠాన్ నస్రీన్, మైనార్టీనాయకులు పఠాన్ మహబూబాషా ( చాంద్), డాక్టర్ అల్లాబక్ష్ ,రామచంద్రాపురం నాయకులు పెంచలయ్య, చింతలా చలపతి,మోహన్,లక్ష్మీ, సిఐ హైమారావు, వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## యువత రాజకీయాల్లోకి రావాలి



**నెల్లూరు మార్చి 14, ప్రభాతవార్త-వైద్యం** యువత రాజకీయాల్లోకి రావాలని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నాడు. గురువారం నగరంలోని గోమతినగర్‌లో ఉన్న నారాయణ క్యాంపు కార్యాలయంలో నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు యువత టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలను కప్పి నారాయణ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించాడు. నారాయణ మాట్లాడుతూ పార్టీలో చేరే ప్రతి ఒక్కరికి సముచితస్థానం ఉంటుంది. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా గతంలో టీడీపీ పాలన సాగిందన్నాడు. వైసీపీ సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని ఆయన విమర్శించాడు. ప్రజలు రానున్న ఎన్నికల్లో టీడీపీని బలపరుస్తూ చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని ఆకాంక్షిస్తూ పార్టీలో చేరుతుండడం సంతోషంగా ఉందన్నాడు. నేటి యువతకి రాజకీయాలపై ఆసక్తి కలిగి ఉండాలన్నాడు. టీడీపీ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని యువతకి సూచించారు.




## ప్రజాస్వామ్య వ్యవస్థలో యువతే కీలకం !



**కావలి, మార్చి 14 ప్రభాతవార్త** పాలకులను ఎన్నుకునే హక్కు కలిగిన ప్రజా స్వామ్యంలో విద్యార్థులు, యువతే కీలకమ ని టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి కావలి అసెంబ్లీ అభ్యర్ది కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం కావలి ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని కావ్య నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి దివంగత నేత మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడారు. ఓటు ఒక వజ్రాయుధమన్నారు. దీర్ఘకాలిక దృష్టితో మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. విద్య, ఉపాధి కల్పనలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు. త్రిబుల్ ఐటి కళాశాలను తొలుత దేశంలో అనేక వ్యయప్రయాసాల కోర్చి సాధించడం జరిగిందన్నారు. నేడు దేశంలో 25కు పైగా ఐఐటిలు వున్నాయన్నారు. అంతేకాకుండా ఎంతో ప్రతిష్టాత్మకంగా ఐఎస్‌బిని సాధించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. వాటి ద్వారా డిగ్రీలు అందుకున్న వేలాది మంది వృత్తి నిపుణులుగా ప్రపంచ వ్యాప్తంగా వుండి విదేశీ మారకాన్ని జాతికి అందిస్తున్నారన్నారు. ఈ ఘనత కూడా చంద్రబాబుదేనన్నారు. వైసిపి పాలనలో వ్యవస్థ పతనావస్థలో వుందన్నారు. యువతకు ఉద్యోగాలు రావాలన్నా, పారిశ్రామికంగా ఎదగాలన్నా నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. నేడు కావలిలో అరాచక శక్తులు రాజ్యమేలుతున్నాయన్నారు. అందుచేత ఈ అరాచక శక్తులను తుదముట్టించి కావలిని ప్రశాంత వాతావరణంలో వుంచేందుకు పాటుపడాలన్నారు. అందుకు తెలుగుదేశం పార్టీని గెలిపించాలన్నారు. విద్యార్థులు అన్ని అంశాలను స్నేహితులకు, బంధువులకు తెలియజేసి తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేయించాలన్నారు. తాను ఎమ్మెల్యే కాగానే కావలిలో అత్యాధునిక టెక్నికల్ డిజిటల్ లైబ్రరరీని ఏర్పాటు చేస్తానని విద్యార్థుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. సైకిల్ గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపిగా గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేడుకగా బ్రహ్మకుమారి శివజయంతి వేడుకలు



**బుచ్చి మార్చి 14 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయం వారి నేతృతంలో వేడుకగా బ్రహ్మకుమారి 88వ శివ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో భాగంగా మొదటి శివలింగానికి ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు.అనంతరం శివలింగాన్ని పెద్దఎత్తున గ్రామ పురవీధులలో (శాంతియాత్ర) నిర్వహించారు. అనంతరం రాచూరు సోమయ్య కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ప్రసన్న అక్కయ్య మాట్లాడుతు పరమాత్మయొక్క సందేశాన్ని ప్రతిఒక్కరికి తెలుసుకొని వారివారి జీవితాలలో సుఖం, శాంతం,ఆనందం, సంతోషం నింపుకొని అందర్ని ప్రేమతో చిరునవ్వుతో పలకరిస్తు సదా నిర్మల మనసుతో ఉండాలని చెప్పారు,పరమేశ్వరుడి కృప పొందాలంటే ప్రతి ఒక్కరు నిత్యం ధ్యానం చేయాలని అన్నారు. దేహమే దేవాలయం అని జీవుడే సనాతన దైవం అని చెప్పారు. భారతదేశం పుణ్యభూమి ఈ పుణ్యభూమిని స్వర్గదామం చేయడానికి పరమాత్మ స్వయంగా ఈ భూమిపైన అవతరించారని అన్నారు. మహాశివరాత్రి యొక్క రహస్యాన్ని తెలుసుకొని అందరు వారివారి జీవితాలలో సంతోషంగా ఉండాలని అన్నారు. ఉత్తమ అవార్డు గ్రహీత గండి కోట సుదీర్ కుమార్ నేటి మానవ జీవితానికి ఆధ్యాత్మికత ఎంతో అవసరమో వివరించారు.అలాగే రిటైడ్ ఎస్ఐ శ్రీనివాసులు, శాంతి అక్కయ్య, శ్రీనివాసులు అక్కయ్య, రాధిక అక్కయ్య, శేషయ్య స్వామి వారి సందేశాన్ని వినిపించారు కుమారిలు పి మహేశ్వరీ, పి.వసుధ, రత్నక్కయ్య, కళ్యాణి అక్కయ్య, కోటేశ్వర అక్కయ్య, ప్రభావతక్కయ్య, మాహాదేవన్నయ్య, మల్లికార్జున అక్కయ్య, బాను రత్నం అన్నయ్యలు పాల్గోన్నారు.

## దాతృత్వాన్ని చాటుకున్న కాకర్ల సురేష్



ఉదయగిరి, మార్చి14, ప్రభాతవార్త ఉదయగిరి పట్టణంలోని దిలారుబాయ్ వీధిలో ఇంటింటి ప్రచారం మండల కన్వీనర్ బయన్న ఆధ్వర్యంలో ఎస్‌కే రియాజ్ సారధ్యంలో నిర్వహించారు.ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న క్రమంలో వారి బాధలు చూసి చలించిపోయిన కాకర్ల ఆరుమందికి రూ.50,000 ఆర్థిక సహాయం అందజేశారు .షేక్. ముజాహిద్ వెన్నుముక సమస్యతో బాధపడుతుండగా పదివేల ఆర్థిక సహాయం,అదేవిధంగా రహీమునిషా భర్త చనిపోవడంతో ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఆమెకు భరోసాగా పదివేల ఆర్థిక సహాయం,అదేవిధంగా అదేవీధిలో షేక్.జిలాని గుండె,కిడ్నీ సమస్యలతో బాధపడుతుండగా పదివేల రూపాయలు,షాజహాన్ కిడ్నీ సమస్యతో బాధపడుతుండగా పదివేల ఆర్థిక సహాయం అందజేశారు.అంజద్‌భాషా అంగవైకల్యంతో బాదపడుతుండగా అతని బాధను చూసి వారి కుటుంబానికి భరోసాగా ఐదువేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. షేక్.వాహిద్ 24గంటల కడుపునొప్పితో బాధపడుతుండగా వైద్యఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి అందరి ఇంట ఆపద్బాందవుడిగా నిలిచారు.